POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంచిక 18

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

04 మే 2017, 07 షఅబాన్ 1438 హి.ఖ, 04 హిజ్రత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**మీ ఐదు పర్యాయముల నమాజ్‌లను ఎంతో భక్తి శ్రద్ధలతో, మొత్తానికి మీరు దేవున్ని చూస్తున్నట్లుగా ఆచరించవలెను, మరియు మీ ఉపవాన దీక్షను ఎంతో స్వచ్ఛతతో పూర్తి చేయుము. జకాత్ విధి గావించబడిన వారందరు తప్పకుండా జకాత్ చెల్లించగలరు. హజ్ నిబంధన పూర్తిఅయి, ఎలాంటి ఆటంకములు కానరాని వారందరు హజ్ యాత్రను కొనసాగించవలెను. సత్కార్యములను ఎంతో జాగ్రతగా ఆచరించుము. చెడును అసహించుకుంటు వదిలివేయుము. నిష్టాపరత లేని ఏ కర్మ కూడ దేవుని సన్నిధికి చేరుకోలేదని గుర్తుంచుకొనుము. ప్రతి సత్కార్యమునకు మూలం నిష్టాపరతయే. ఈ మూలం లోపించని ఏ కార్యము కూడ వృధా కాదు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అతడు శాశ్వతముగా సజీవముగా ఉండుటకు అల్లాహ్ వేసిన పునాది ఏమనగా, వారి ప్రయోజనాలను, వారి విశ్లేషణలను ప్రళయ కాలం వరకు కొనసాగించును. చివరికి వారి ఆధ్యాత్మిక ప్రయోజన పరంపరతో ఈ మసీహ్ మౌవూద్‌ను ప్రపంచమునకు పంపెను. వీరి అవతరణ వలన ఇస్లామీయ భవన నిర్మాణము పూర్తి గావించబడెను. ఎందుకనగా ఏ విధముగానైతే మూసా పరంపరలో అవతరింప జేసినట్లుగా ఎప్పటివరకైతే ముహమ్మద్ పరంపరలో కూడ ఆధ్యాత్మికతో పరిపూర్ణుడైన ఒక మసీహ్‌ని అవతరింప జేయనంత వరకు ఈ ప్రపంచము నాశనం కాకూడదని తలిచెను. ఈ విషయమునే ఈ సూక్తి వివరిస్తున్నది. **ఇహదినస్సిరాతల్ ముస్తకీమ్, సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం.** ముందు తరాల వారు చేజార్చుకొనిన సంపదను మూసా పొందిరి. మూసా పరంపరకు చెందిన వారు చేజార్చుకొనిన సంపదను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పొందిరి. ఇప్పుడు ముహమ్మదీ పరంపర మూసా పరంపర యొక్క స్థానమును చేజిక్కించుకున్నది. కాని ఘనతలో మాత్రం కొన్ని వేల రేట్లు అధికమైనది. మూసా స్థానమును పొందిన వారు మూసా కన్న గొప్పవారు, అధే విధముగా మరియమ్మ కుమారుడైన ఏసు స్థానమును పొందిన వారు మరియమ్మ కుమారుడైన ఏసు కన్న గొప్పవాడు. అంతేగాకా ఆ మసీహ్ మౌవూద్ కేవలం కాలమానం ప్రకారం, ఏ విధముగానైతే మరియమ్మ కుమారుడైనా ఏసు మూసా తదుపరి 1400 సంవత్సరముల తరువాత వచ్చెనో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తదుపరి 1400 సంవత్సరముల తరువాత ఆ విధముగా రావడమే గాకుండా వారి అవతరణ సమయంలో కూడ ఏ విధముగానైతే మరియమ్మ కుమారుడైన ఏసు అవతరించిన సమయంలో యూదుల స్థితి గతులుండెనో అవే స్థితి గతులు ముసల్మానులలో గలవు. కావున నేనే అతనిని.

మీకు మీరుగా నా జమాఅత్‌లో లెక్కింప జేసుకొనుచున్న ఓ సమస్త జనులారా! మీరు స్వచ్ఛముగా, నిజాయితిగా నిష్టాపరతతో కూడిన మార్గములను అనుసరిస్తున్నప్పుడే ఆకాశంపై కూడ మీరు నా జమాఅత్‌కు చెందిన వారిగా లెక్కింపబడుదురు. కావున మీ ఐదు పర్యాయముల నమాజ్‌లను ఎంతో భక్తి శ్రద్ధలతో, మొత్తానికి మీరు దేవున్ని చూస్తున్నట్లుగా ఆచరించవలెను, మరియు మీ ఉపవాస దీక్షను ఎంతో స్వచ్ఛతతో పూర్తి చేయుము. జకాత్ విధి గావించబడిన వారందరు తప్పకుండా జకాత్ చెల్లించగలరు. హజ్ నిబంధన పూర్తిఅయి, ఎలాంటి ఆటంకములు కానరాని వారందరు హజ్ యాత్రను కొనసాగించవలెను. సత్కార్యములను ఎంతో జాగ్రతగా ఆచరించుము. చెడును అసహించుకుంటు వదిలివేయుము. నిష్టాపరత లేని ఏ కర్మ కూడ దేవుని సన్నిధికి చేరుకోలేదని గుర్తుంచుకొనుము. ప్రతి సత్కార్యమునకు మూలం నిష్టాపరతయే. ఈ మూలం లోపించని ఏ కార్యము కూడ వృధా కాదు. పూర్వపు విశ్వాసులు వివిధ పరీక్షల నుండి గడిచినట్లుగా మీరు కూడ బాధలు, కష్టాల పరీక్షలను దాటవలసి వచ్చును. అందుకు జాగ్రతగా యుండుము. పొరపాటున కూడ తప్పటడుగు వేయకుము. ఒకవేళ ఆకాశం నుండి నీకు పటిష్టత అనుబంధము ఉన్నచో భూమి నిన్ను ఏమి చేయలేదు. ఎప్పుడైన నీకు నష్టము వాటిల్లినచో అది నీ చేతుల ద్వారనే తప్ప నీ శత్రువు వలన మాత్రం కాదు. ఒకవేళ నీ ప్రాపంచిక గౌరవము పోయినచో అల్లాహ్ తాలా ఆకాశంపై నీకు అశాశ్వతమైన గౌరవమును ప్రసాధించును. కావున నీవు అతనిని విడిచిపెట్టకుము. నీవు బాధించ బడుదువు, నీ ఎన్నో ఆశయాల నుండి నీవు దూరం చేయబడుదువు. వీటి వలన నీవు నీ మనో ధైర్యమును కోల్పోకుము. ఎందుకనగా నీవు అతని మార్గంలో దృఢ సంకల్పముతో నడుస్తున్నావా? లేదా? అని నీ దేవుడు నిన్ను పరీక్షిస్తున్నాడు. ఒకవేళ ఆకాశంలో దేవదూతలు కూడ నిన్ను పొగడాలనుకున్నచో నీవు కొట్టబడుచున్నను ఆనందమును వ్యక్త పర్చుము. దూషణలు ఆలకించినను కృతజ్ఞతలు తెల్పుకొనుము. అపజయాలను చూసి నీ పట్టుదలను వదిలి వేయకుము. మీరు దేవుని అంతిమ సమాజానికి చెందిన వారు. అందుకే తన స్వభావంలో సంపూర్ణత గల సత్కార్యములను ఆచరించి చూపుము. మీలో ఉన్న ప్రతి అసమర్ధుడు మలిన పదార్ధము వలే ఈ సమాజనం నుండి వేరు చేయబడును. చివరికి ఆసూయతో మరణించును. అట్టి వాడు దేవునికి ఎలాంటి నష్టమును చేకూర్చలేడు. మీ దేవుడు నిశ్చయముగా యున్నాడని నేను ఎంతో సంతోషముతో మీకు తెల్పుచున్నాను. ఏది ఏమైనను ఈ ప్రాణులన్ని అతని సృష్టికి చెందినవే. కాని అతనిని ఎన్నుకున్న వాడినే అతడు ఎన్నుకొనును. అతని చెంతకు చేరువాని వద్దకే అతడు చేరుకొనును. అతనిని గౌరవించిన వారికే అతడు గౌరవమును ప్రసాధించును.

మీరు మీ హృదయాలను పరిశుద్ధము చేసుకొని, మీ నాలుకలను, చెవులను, కన్నులను పావనీయముగా మార్చుకొని అతని చెంతకు చేరుము. అప్పుడే అతడు మిమ్ము స్వీకరించును. ధర్మశాస్త్రము ప్రకారం దేవుడు మిమ్ము కోరునదేమనగా, దేవుడు ఒక్కడే, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త మరియు ప్రవక్తల నాయకుడు, అందరి కన్న గొప్పవాడు. అతని తరువాత ఎవరిపైన చాయ రూపకముగా ముహమ్మదియ్యదుప్పటి కప్పబడునో అతడు తప్ప నేడు మరే ప్రవక్త రాలేడు, ఎందుకనగా సేవకుడు తన యజమానితో వేరుగా భావించబడడు. కొమ్మ ఏనాడు చెట్టు కాండంతో వేరుగా భావించబడదు. అందుకే ఎవరైతే సంపూర్ణముగా తన యజమాని నీడలో నడుస్తూ దేవుని నుండి ప్రవక్త అనే బిరుధును పొందినంత మాత్రమున ఖత్మేనభువ్యత్‌కు భీటలు రావు. ఏ విధముగానైతే నీవు అద్దములో నీ ముఖమును చూసుకున్నప్పుడు నీవు ఇద్దరుగా మారవు ఒక్కరిగానే ఉంటావు. చూడడానికి ఇద్దరులా కనిపిస్తారు కాని రూపం, ప్రతి రూపంలో అది భేదము మాత్రమే. ఈ విధముగానే అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్‌ను కోరుకునెను. మసీహ్ మౌవూద్ నా సమాధిలో సమాధి చేయబడునని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన వాక్కులోని ఆంతర్యము ఇదే. అనగా నేను అతనిని, అందులో ఇరువురు లేరు. మరియమ్మ కుమారుడైనా ఏసు మరణించినాడని, కశ్మీర్‌లోని శ్రీనగర్, ఖానియార్ వీదిలో వారి సమాధి గలదని నీవు నిశ్చయముగా విశ్వసించుము. అల్లాహ్ తాలా తన ప్రియమైన గ్రంథములో అతని మరణాన్ని గుర్చి వివరించినాడు.

**( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిూన్ సంపుటి 19, పుట 14-15)**

## 123 వ జల్సా సాలానా ఖాదియాన్ 29, 30, 31 డిసెంబర్ 2017 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్.

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ123 వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2017 (శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు ఇప్పటి నుండేప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ వ అహ్‌సనల్ జజా. **(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: "ఖలీఫా" ఉత్తరాధికారిని అందురు. సరైన అర్థం దృష్ట్య సందేశహారుల ప్రావీణ్యతలను ఎవరైతే తనలో ఛాయగా చిత్రీకరించుకొందురో వారే సందేశహరుల ఉత్తరాధికారులు. అందువలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం క్రూర చక్రవర్తులకు "ఖలీఫా" బిరుదును వర్తింపజేయుటకు సమూఖత చూపకుండిరి. ఎందుకనగా ఖలీఫా సందేశహరుల ప్రతి రూపము. అంతేగాక ఏ మానవునికి ఈ భూమండలంపై శాశ్విత జీవనం లేనందున అల్లాహ్ తాలా భూమండలంపై గల ప్రాణులన్నింటిలో శ్రేష్ఠులు, సర్వోన్నతులైన సందేశహరులకు ప్రళయకాలం వరకు ప్రతి రూపాల ద్వారా శాశ్వితంగా జీవింపజేయదలిచెను. తద్వారా ప్రపంచీకులు ఏనాడు, ఏ కాలంలో కూడ ప్రవక్తుత్వపు శుభములను నుండి దూరముండ కూడదు. అనే ఈ కారణం వలనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ పరంపరను ఎంచుకొనెను.

( షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజయీాన్ సంపుటి 6, పుట 353)

అల్లాహ్ తాలా సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహారులకు, ప్రవక్తలకు సహాయమును అందిస్తు, వారికి విజయాన్ని చేకూర్చుతాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరము కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశించుచున్నాడు. **" కతబల్లాహ్ లా అఘిలి బన్న అనా వరసులి"** ( అల్ ముజాదిలా:22) ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కోకూడదనే ప్రవక్తల, సందేశహరుల అభిప్రాయంను, అదే విధముగా గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని అల్లాహ్ తాలా బహర్గతపర్చును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింపంజేయదలిచారో దాని బీజము వారి హస్తములతోనే విత్తింపజేయును, కాని వారి హస్తములతో దానిని సంపూర్ణము చేయడు, అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి, విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశము కల్పించును. వారు పరిహాసించిన తరువాత తన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు.

అనగా రెండు రకాల శక్తిని ప్రదర్శిస్తాడు. (1) మొదటిది:- స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది:- ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తు ఇక వీరి పని చెదిరిపోయినదని అలోచింతురు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘం సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును, కొందరు దురదృష్టవంతులు మత భ్రష్టులగుదురు. అప్పడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు, కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి సమయంలో ఈ విధముగానే జరిగినది. హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మత భ్రష్టులైరి. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిలా ప్రవర్తించసాగిరి. అప్పడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజయల్లాహు అనుహుని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనమును చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును పూర్తి చేసెను. **" వల యుమక్కినన్న లహుం దీనహుముల్లజి ఇర్తజలహుం వల యుబద్దిలన్నహుం మిమ్ బఅది ఖౌఫిహిం అమ్న"** ( అన్నూర్:58) అనగా భయస్థితి తరువాత మళ్ళి వారి పాదములను మేము స్థిరపరుచుదుము. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో కూడ ఈ విధముగానే జరిగినది. హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ వాగ్దానమును ప్రకారము ఇస్రాయిల్ సంతతిని గమ్యస్థానం చేర్చక ముందే ఈజిప్ట్ మరియు పాలస్తీన మార్గమధ్యలో మరణించిరి. వీరి మరణంతో ఇస్రాయిల్ సంతతిలో దు:ఖ సముద్రాలు ప్రవహించెను. ఈ అకాల మరణ దు:ఖముతో, హజ్రత్ మూసా అలైహిస్సలాం అకస్మిక ఎడబాటుతో ఇస్రాయిల్ సంతతివారు నలుబది దినముల వరకు రోధించుచుండిరని తౌరాత్‌లో ప్రస్తావించబడినది. ఇదేవిధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాంతో వ్యవహరించడము జరిగినది. వారిని శిలువ నెక్కించినప్పడు వారి శిష్యులందరు చెల్లాచెదురయ్యారు. వారిలో ఒకడు మత బ్రష్టుడయ్యేను.

కావున ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచిపెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు ధు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీకొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీకొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఒక సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీపై ఎడబాటు దినం తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్యవాగ్దానములు చేయువాడు, విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది. అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యేవరకు ఈ ప్రపంచము ఉండును. నేను అల్లాహ్ నుండి ఒకశక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నాతరువాత మరికొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్దనలు చేయండి. ప్రతి దేశములోని పుణ్యపురుషులు ఏకమై రెండవ దైవ శక్తి ఆకాశము నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తి గలలవాడో మీకు చూపవవలెనని ప్రార్ధనలు చేయవలెను. మీరు మీ మరణం దగ్గరగా ఉన్నదని గ్రహించండి. ఏ సమయంలో ఆ గడియ వచ్చునో మీకు తెలియదు.

**( అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-306)**

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారమందించుటకు హజ్రత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినంత పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَاطِلًا سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్ము రక్షింపుము. (అని ప్రార్థింతురు.)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

# జుమా ప్రసంగము

అన్ని విధాలుగా, అన్ని రకాల లోపాల నుండి పావనమైన మానవుడు ఈ ప్రపంచములోనే ఎవరు లేరు. దేవుని ఒక లక్షణం తప్పలను కప్పిపుచ్చడం, అనగా అతడు మన పాపాలను కప్పిపుచ్చును. ఒకవేళ మానవుని పొరపాట్లు, తప్పిదములు, పాపములు బహిర్గతమైనచో ఎవరికి ముఖం చూపించుకోలేడు. అందుకే తప్పలను కప్పిపుచ్చే, పాపాలను క్షమించే అల్లాహ్ తాలా మనపై ఉపకారం చేస్తూ మనకు ఒక దుఆ నేర్పించెను. నీవు ఎక్కడైతే నీ తప్పిదాలనుండి, పాపాలనుండి రక్షించబడాలని కోరుకుంటున్నావో అక్కడే నీవు పాశ్చాత్తాపము చెందినచో నేను మీ పాపములను క్షమించెదను, మీ తప్పలను కప్పిపుచ్చెదను, మీ దుఆలను స్వీకరించెదనని తెలుపెను. సాధారణముగా అల్లాహ్ తాలా అందరి తప్పిదాలను కప్పిపుచ్చును. పాశ్చాత్తాపము చెందువారిని ప్రత్యేకించి అల్లాహ్ తాలా తన దుప్పటిలో కప్పిపుచ్చును.

లోపమును చూచి ఆయా లోపమును ప్రచారము చేసే బదులు, ప్రతి ఒక్కరు ఇస్తిగ్ఫార్ చేయవలెను. అల్లాహ్ తఆలా స్వయంభువు. అంతేగాకా అతడు మనలో గల అనన్య లోపములను ఏదో ఒక రోజు బహిర్గతము చేయవచ్చునని భయపడవలెను. ఒకవేళ సదుద్ధేశముతో ఇతరుల లోపములను మానవుడు కప్పిపుచ్చినచో అల్లాహ్ తఆలా శుభములను పొందువాడగును. అల్లాహ్ తఆలా ప్రతీకారము తీసుకోదలచినచో, లెక్కించదలచినచో సర్వమును నాశనము చేయునను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశమును సదా గుర్తుంచుకోవలెను. కనుక చాలా భయంకరమైన సమయమిది. అనుక్షణం ఇస్తిగ్ఫార్ చేయవలసిన అవసరమున్నది.

ఇతరుల లోపాలను కప్పిపుచ్చే వారిని అల్లాహ్ తాలా సత్కరించకుండా, అనుగ్రహించ కుండా వదిలి వేయడు. ఏవరైనా దేవుని ఒక దాసుని తప్పిదమును కప్పిపుచ్చినచో, అతని చిట్టాలో ఈ కార్యమును గూర్చి వ్రాయబడును. అతని లెక్కలలో గుణించెదరు. నా దాసుడు ఒక సత్కార్యమును చేసెను. కావున ఆ సత్కార్యపు ప్రతిఫలమును అతడు ప్రళయ దినమున పొందును. అల్లాహ్ తాలా అతని తప్పిదాలను కప్పిపుచ్చును. అంతేగాకుండా అల్లాహ్ తాలా తన దాసునిపై ఎంతగా కరుణను చూపుననగా, ఎంతగా తన ఆశ్రయమును కల్పించుననగా ఒక ఉల్లేఖనంలో ఈ విధముగా కలదు: "అల్లాహ్ తాలా తన దాసున్ని ప్రశ్నించును. ఫలానా సత్కార్యమును నీవు ఆచరించితివా?, అందుకు అతని దాసుడు ఓ నా సంరక్షకుడా! నేను ఆ సత్కార్యమును ఆచరించితిని. ఫలితముగా అల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చును, నేను ఈ ప్రపంచములో నీ బలహీనతలను కప్పిపుచ్చితిని, నీవు పొరపాటు చేసినట్లు ప్రపంచానికి తెలియలేదు. నేడు ఈ ప్రళయ దినమున కూడ నేను నీ తప్పిదములను దాచిపెట్టదను, అంతేగాకుండా నేను నిన్ను క్షమించెదను,

నాలుక ద్వారా ఏర్పడిన గాయం చాలా కాలం వరకు ఉంటుంది. ప్రజలను చులకనగా చూడడం, వారి లోపాలను ఎత్తి చూపడం వంటి వాటి ప్రభావం కూడ చాలా కాలం వరకు ఉండును. అందుకే మనము చాలా జాగ్రతను వహించాలి. మన సోదరుల కోసం మన హృదయంలో స్వచ్ఛమైన ప్రేమ, అభిమానం సానుభూతి ఉండాలి. మనము మన సోదరుల లోపాలను కప్పిపుచ్చినప్పడే మన హృదయంలో వారిపట్ల సానుభూతి కల్గుతుంది. వారి బలహీనతలను సరదాగా కాని, వాస్తవముగాని ఎత్తిచూపకూడదు. ఒకరి బలహీనతను చూచినచో అతని నుండి ఆయా పాపము లేదా బలహీనత దూరమగుటకు అతని సంస్కరణకు కృషి చేయుటయే నిజమైన సానుభూతి. ఒకవేళ వారి తప్పిదాల వలన సమాజానికి తలవంపులు వచ్చినచో, వాటిని దూరం చేయుటకు ప్రయత్నించాలి. అప్పడే అది సత్కార్యమగును, మరియు అల్లాహ్ తాలా ప్రీతి కూడ ఫలితముగా దక్కును.

పాకిస్తాన్‌లోని జమాఅత్ నన్కానా సదర్ జమాఅత్ గౌ॥ మలిక్ సలీమ్ లతీఫ్ అడ్వొకేట్ వీరు మలిక్ ముహ్మద్ షఫీ గారి కుమారులు. 70 సం॥లు వారి వయస్సులో, 30 మార్చి 2017వ తేదీన ఉదయం సుమారు 9 గం॥లకు తమ కుమారునితో కలిసి న్యాయస్థానమునకు వెళ్లుచుండగా మార్గమధ్యలో అహ్మదియ్య శత్రువు అయిన ఒకరు కాల్చి షహీద్ చేసెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 31 మార్చి 2017 (31 షహాదత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అన్ని విధాలుగా, అన్ని రకాల లోపాల నుండి పావనమైన మానవుడు ఈ ప్రపంచములోనే ఎవరు లేరు. దేవుని ఒక లక్షణం తప్పలను కప్పిపుచ్చడం, అనగా అతడు మన పాపాలను కప్పిపుచ్చును. ఒకవేళ మానవుని పొరపాట్లు, తప్పిదములు, పాపములు బహిర్గతమైనచో ఎవరికి ముఖం చూపించుకోలేడు. అందుకే తప్పలను కప్పిపుచ్చే, పాపాలను క్షమించే అల్లాహ్ తాలా మనపై ఉపకారం చేస్తూ మనకు ఒక దుఆ నేర్పించెను. నీవు ఎక్కడైతే నీ తప్పిదాలనుండి, పాపాలనుండి రక్షించబడాలని కోరుకుంటున్నావో అక్కడే నీవు పాశ్చాత్తాపము చెందినచో నేను మీ పాపములను క్షమించెదను, మీ తప్పలను కప్పిపుచ్చెదను, మీ దుఆలను స్వీకరించెదనని తెలుపెను. సాధారణముగా అల్లాహ్ తాలా అందరి తప్పిదాలను కప్పిపుచ్చును. పాశ్చాత్తాపము చెందువారిని ప్రత్యేకించి అల్లాహ్ తాలా తన దుప్పటిలో కప్పిపుచ్చును. ఘఫర అనే పదమునకు అర్థం కూడ కప్పిపుచ్చడం, దాచడం, ఇంచుమించుగా సత్తార్ అనే పదానికి కూడ ఇవే అర్థాలు వచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: "ఇస్లాం చూపిన ఆరాధ్యదైవము, ముసల్మానులు విశ్వసించిన ఆరాధ్యదైవము దయామయుడు, కరుణామయుడు, క్షమించువాడు, కాపాడువాడు. మనస్ఫూర్తిగా పశ్చత్తాపము చెందువాని పశ్చత్తాపమును అల్లాహ్ తాలా స్వీకరించును. అతని పాపములను క్షమించును. కాని ప్రపంచములో తోబుట్టువే అయినా, లేక సమీపుడే అయినా, బంధువైనా, మిత్రుడైనా ఒక్కసారి పొరపాటు జరిగినచో, అట్టి పొరపాటు నుండి దూరమున్నను వారు సందేహాస్పద చూపుతో చూస్తుంటారు. ప్రపంచములో కేవలం అవతార పురుషులు తప్ప మరేవరు కూడ ఈ విధముగా క్షమించువారు మరొకరు లేరు. సాధారణముగా పరిస్థితులు ఎలా ఉండుననగా సాఅది గారు చెప్పినట్లు " **ఖుదా దానింద్ వ బెపొషద్ వ హమ్‌సాయా నిదా**

**నిద్ వ బుఖుర్ వషుద్"** (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 178, ఎడిషన్ 1985) అనగా దేవుడు అన్ని తెలిసినా కూడ దాచిపెట్టును, కాని పొరుగువారికి కొద్ది పాటి విషయం తెలిసిన ఆ పొరపాటును గూర్చి విశృత ప్రచారం చేస్తుంటారు. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేర్కొనిన సాఅది గారి పద్యపు పంక్తి భావమును మరొక చోట ఇట్లు వివరించిరి. " దేవుని క్షమాతత్వం ఎలా ఉండుననగా అతడు మానవుని బలహీనతలు, లోపాలును గూర్చి తెలసినను తన లక్షణము వలన ఆ మానవుడు హద్దు దాటనంత వరకు అతని లోపాలను, బలహీనతలను కప్పిపుచ్చును, కాని మానవుడు ఇతరుల లోపాలను చూడకున్నను వాటిని గూర్చి ప్రచారం చేస్తుంటాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 299-300, ఎడిషన్ 1985)

వారిట్లనిరి. "అతని కరుణ, దయ ఎంతటి గొప్ప లక్షణమో గమనించుము." వారు అల్లాహ్ తాలా యొక్క ఘనతను గూర్చి వివరిస్తూ ఇలా తెల్పిరి: " ఒకవేళ అతడు (అల్లాహ్ తఆలా) ప్రతీకారము తీర్చుకోదలచినచో అందరిని నాశనము చేయును. కాని అతని కరుణ, దయ చాలా విశాలమైనది. అతని కోపమును అది దాటిపోయెను."

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 179, ఎడిషన్ 1985)

ఈ విషయమును అర్థము చేసుకున్నచో, మన సహచరులు, సోదరులు, తమ సంబంధీకుల విషయములలో అనుక్షణం వెంటాడుచు, అన్వేషణలో యుండకుండా, వారి లోపములను వెతుకుచు యుండనిచో ప్రేమానురాగము, ఆప్యాయత గల శాంతియుత సమాజము ఏర్పడవచ్చును. కప్పిపుచ్చే బదులు ఇతరుల లోపములను బహిర్గతము చేయుటకు ప్రయత్నించేవారు మనలో చాలా మంది యున్నారు. కాని తమ గురించి ఎవరైనా మాట్లాడినచో లేదా ఫలానా వ్యక్తి తన గురించి ఇలా మాట్లాడినాడని తెలిసినచో కోపోద్రిక్తులై పోతారు. అతి కోపానికి గురై చంపుటకు లేదా చనిపోవుటకు సిద్ధమైపోతారు. కాని వీరు ఎప్పడైనా ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడినచో ఆ సమయంలో వారు మేము ఇలా అనలేదు, కేవలం ఈ విధముగానే సంభాషించామని సర్ది చెప్పకొందురు. కాని మనము ఎల్లప్పడు తమ కొరకు ఆశించునదే తమ మిత్రుని కొరకు ఆశించవలెనను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును గుర్తుంచుకోవలెను.

(సహీ బుఖారి, కితాబుల్ ఈ మాన్, బాబ్ మినల్ ఈమాన్......హదీస్ 13)

తమ తప్పిదములు ఇతరులకు తెలియకూడదని ఆశించినప్పడు ఇతరుల గురించి అలాంటి భావమునే కలిగియుండాలి. సమాజములో శాంతికి ఇదొక అనివార్యమైన అద్భుతమైన సూత్రము.

లోపమును చూచి ఆయా లోపమును ప్రచారము చేసే బదులు, ప్రతి ఒక్కరు ఇస్తిగ్ఫార్ చేయవలెను. అల్లాహ్ తఆలా స్వయంభువు. అంతేగాకా అతడు మనలో గల అనన్య లోపములను ఏదో ఒక రోజు బహిర్గతము చేయవచ్చునని భయపడవలెను. ఒకవేళ సదుద్ధేశముతో ఇతరుల లోపములను మానవుడు కప్పిపుచ్చినచో అల్లాహ్ తఆలా శుభములను పొందువాడగును. అల్లాహ్ తఆలా ప్రతీకారము తీసుకోదలచినచో, లెక్కించదలచినచో సర్వమును నాశనము చేయునను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశమును సదా గుర్తుంచుకోవలెను. కనుక చాలా భయంకరమైన సమయమిది. అనుక్షణం ఇస్తిగ్ఫార్ చేయవలసిన అవసరమున్నది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. "ఒకరు తన ముస్లిం సోదరుని ఏదేని లోపమును దాచినచో అల్లాహ్ తఆలా ప్రళయ దినమున అతని లోపమును దాచిపెట్టును, కప్పిపుచ్చును. అలా కాకుండా తన ముస్లిం సోదరుని లోపములను బహిర్గతము చేయుచు, ప్రజలకు తెలుపుచు తిరుగుచున్న వ్యక్తి లోపమును, నగ్నత్వమును అల్లాహ్ తఆలా ఎలా బహిర్గతము చేయుననగా అతని కటుంబములోనే అతన్ని అవమానమునకు గురి చేయును.

(సునన్ ఇమ్నే మాజా, కితాబుల్ హుదూద్, బాబ్ అసత్తార్ అలల్ మోమిన్......హదీస్ సంఖ్య 2546)

ఇదెంతో హెచ్చరికతో కూడిన భయపడవలసిన స్థానము. అల్లాహ్ తఆలాశుభములను పొందుటకై ఎల్లప్పడు ఇతరుల లోపమును చూచే బదులు తమ గురించి ఆలోచించవలెను. అప్పడే మనము అల్లాహ్ తఆలా శుభమము, కరుణను పొందవచ్చును.

ఒకవేళ మనము ఇతరుల లోపాలను చూసినప్పడు వాటిని బహిర్గతము చేయనంతవరకు వారిని ఎలా సవరించగలమని కొందరు ప్రశ్నిస్తుంటారు. కావున ఈ విషయంలో గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా ఒకరి పాపము జమాఅత్ వ్యవస్థకు నష్టము కలిగిస్తున్నచో లేదా సమాజములో ఒక శ్రేణిని ఆవహించుకొని చెడగొట్టుచున్నచో సవరణ కొరకు నియమితులైన అమీర్ జమాఅత్ యున్నాడు, జమాఅత్‌లో సదర్ జమాఅత్ యున్నాడు సవరణ కొరకు వారికి తెలువవలెను లేదా నాకు వ్రాయవలెనని సదా గుర్తుంచుకోగలరు. అతడు ఏర్పాటు చేసిన వ్యవస్థ బలహీనపడుటను అల్లాహ్ తాలా కూడ ఆశించడు. ఒకరి తప్పిదము సమాజ తప్పిదముగా మారవలెనని అతడు కూడ కోరుకోవడం లేదు. అందుకోసమే అల్లాహ్ తాలా అలాంటి వారి లోపాలను బహిర్గత పరుస్తాడు. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: " మానవుని పాపములను, లోపాలను అల్లాహ్ తాలా ఎరుగును. కాని తన క్షమాగుణం కారణంగా మానవుడు తన లోపాలలో, పాపాలలో హద్దు మీరనంత వరకు మానవుని లోపాలను, పాపాలను కప్పిపుచ్చును. ఎప్పడైతే మానవుడు స్వయముగా పాపాలలో, లోపాలలో మితి మీరిపోవునో, నిర్ధేశిత ప్రామాణికమును దాటునో అప్పడు అల్లాహ్ తాలా యొక్క శిక్షించు గుణము కూడ తన కర్తవ్యమును నిర్వహించడం ప్రారంభించును. ఒకవేళ అల్లాహ్ తాలా కోరినచో ఈ ప్రపంచములో అతడు పట్టుబడును. పరలోకములో కూడ పట్టుబడును.

ఏది ఏమైనను ఒకరి తప్పిదమును చూచి ప్రచారము చేయుటను ఎట్టి పరిస్థితిలో అనుమతించరాదు. ఎందుకనగా ఇలా పాపములు అంతమయ్యే బదులు వ్యాపించును. దీని గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశమును సదా గుర్తుంచుకోవలెను. " నీవు ప్రజల బలహీనతల వెనుకపడినచో వారిని చెడగొట్టెదవు. "

(సునన్ అబీ దావూద్, బాబ్ ఫిల్ తజస్సుసీ, హదీస్ 4888)

బలహీనతల వైపు పరుగెత్తడం అనగా వాటిని గూర్చి అవకాశం లభించిన ప్రతిచోట తెలుపడం. ఒకవేళ మానవుడు ఈ నడవడికను అనుసరించినచో ప్రజలను చెడగొట్టును. అంతేగాకా సమాజములో గల శాంతిని కూడ చెడగొట్టును. ఇటువంటి బలహీనతలు వివిధ ప్రదేశములలో చర్చించబడినచో ఈ లోపములు గల వ్యక్తులు మొండి వైఖరికి పాల్పడెదరు. ఆ మొండితనము వలన తమ వలె ఇతరులను కూడ తయారు చేయుటకు వారు సిద్ధమైతారు. తమ పరిధిని విస్తరించుటకు ప్రయత్నించుతారు. భయం సడలిపోవును. తద్వారా సవరించే అవకాశము కూడ లభించదు.

చాలా జాగ్రత్తగా, సానుభూతి భావముతో సంస్కరణ పనులు చేపట్టాలని నేను ప్రత్యేకముగా జమాఅత్ పనులు అప్పగించబడిన వారికి నేనిక్కడ చెప్పదలచితిని. నా బలహీనత ఫలానా పదవి దారుని వలన బహిర్గతమై, ప్రచారము చేయబడినది, ప్రజలకు తెలిసినదని

ఏ వ్యక్తికి భావము కలుగకూడదు. ఒకవేళ ఇటువంటి భావము ఏర్పడినచో అతని ప్రతిస్పందన చాలా కఠినముగా యుండును. సంస్కరణ బాధ్యతలు కల్గినటు వంటి పదవి దారుల ద్వారా ప్రజల లోపాలు బహిర్గతమైనచో, సమాజంలో అశాంతి నెలకొన్నచో వారు దేవుని ఆగ్రహంనకు గురి అవుచున్నారని అర్ధం. నా లక్షణాలను అధికముగా అలవర్చుకోవలెను అనే ఉద్దేశముతో నేను నీకు జమాఅత్‌కు సేవ చేయు భాగ్యమును కల్పించినాను, కాని నీవు మాత్రం నా క్షమా గుణమునకు భిన్నముగా నడుచుకొంటూ ఇతరుల లోపాలను ఎత్తి చూపుతూ సమాజంలో అశాంతిని, పీడనమును సృష్టించుటకు కారకులగుచున్నారని అల్లాహ్ తాలా ఆవేదన వ్యక్త పర్చును. అల్లాహ్ తఆలా క్షమాగుణమును ఎంతగా ఇష్టపడును, క్షమించే వానిని అల్లాహ్ తఆలా ఎంతగా అనుగ్రహించునో తెలుపుచు ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. "ఒక ముస్లిం మరో ముస్లింనకు సోదరుడు. అతడు అతనిపై దౌర్జన్యము చేయడు. అతన్ని ఒంటరిగా విడిచిపెట్టడు." ముసల్మానుల దురదృష్టమును మనము నేడు చూస్తున్నాము. అందరి కన్న అధికముగా ముసల్మానులే ఇతర ముసల్మానులపై దౌర్జన్యము చేయుచున్నారు. ఒకరు మరొకరి తలను నరికించు కొనుచున్నారు. ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమును అనుసరించువారు ఎవ్వరు లేరు. మొత్తానికి వారు (స) ఇట్లు తెల్పిరి: " ఎవరైతే తన సోదరుని అవసరాలను పూర్తి చేయునో అల్లాహ్ తఆలా అతని అవసరాలను పూర్తి చేయును. ఒక ముస్లిం వ్యక్తి బాధను ఎవరైతే దూరము చేయుదురో అల్లాహ్ తఆలా ప్రళయ దినమున అతని బాధను తగ్గించును. ఒక ముస్లిం తప్పును దాచిపెట్టినచో అల్లాహ్ తఆలా ప్రళయ దినమున అతని తప్పును దాచిపెట్టును."

( సహీ బుఖారి, కితాబుల్ మజ్‌లూము వల్ ఘజబ్, బాబ్ లా యజ్లిముల్ ముస్లిము అల్ ముస్లిం....హదీస్ 2442)

ఆ దయామయుని, కారుణ్యమూర్తి దయ, కరుణను పొందుటకు క్షమించుట, పాపములను దాచిపెట్టుట అనివార్యము.

మరొక సందర్భమున ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి: "ఏ వ్యక్తి కూడ మరొక వ్యక్తి లోపాలను కప్పిపుచ్చడు, కాని అల్లాహ్ తాలా ప్రళయ దినమున అతని లోపములను కప్పిపుచ్చును."

( సహీ ముస్లిం, కితాబుల్ బిర్రూ వ స్వలాతు వల్ ఆదాబ్, బాబ్ బషారత్ మిన్ సత్తారుల్లాహి, హదీస్ ....6595)

అనగా ఇతరుల లోపాలను కప్పిపుచ్చే వారిని అల్లాహ్ తాలా సత్కరించకుండా, అనుగ్రహించ కుండా వదిలి వేయడు. ఏవరైనా దేవుని ఒక దాసుని తప్పిదమును కప్పిపుచ్చినచో, అతని చిట్టాలో ఈ కార్యమును గూర్చి వ్రాయబడును. అతని లెక్కలలో గుణించెదరు. నా దాసుడు ఒక సత్కార్యమును చేసెను. కావున ఆ సత్కార్యపు ప్రతిఫలమును అతడు ప్రళయ దినమున పొందును. అల్లాహ్ తాలా అతని తప్పిదాలను కప్పిపుచ్చును. అంతేగాకుండా అల్లాహ్ తాలా తన దాసునిపై ఎంతగా కరుణను చూపుననగా, ఎంతగా తన ఆశ్రయమును కల్పించుననగా ఒక ఉల్లేఖనంలో ఈ విధముగా కలదు: "అల్లాహ్ తాలా తన దాసున్ని ప్రశ్నించును. ఫలానా సత్కార్యమును నీవు ఆచరించితివా?, అందుకు అతని దాసుడు ఓ నా సంరక్షకుడా! నేను ఆ సత్కార్యమును ఆచరించితిని. ఫలితముగా అల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చును, నేను ఈ ప్రపంచములో నీ బలహీనతలను కప్పిపుచ్చితిని, నీవు పొరపాటు చేసినట్లు ప్రపంచానికి తెలియలేదు. నేడు ఈ ప్రళయ దినమున కూడ నేను నీ తప్పిదములను దాచిపెట్టెదను, అంతేగాకుండా నేను నిన్ను క్షమించెదను,

( సహీ బుఖారి, కితబుల్ ముజాలిమ్ వల్ ఘజబ్, బాబ్ ఖౌల అల్లాహ్ తాలా.....హదీస్ 2441)

మొత్తానికి అల్లాహ్ తాలా తన దాసునితో ఈ విధముగా ప్రవర్తించును. కావున మనము దేవుని దయాళువు లక్షణం నుండి ప్రయోజనం పొందగోరినచో స్వయముగా మనము ఇతరుల తప్పిదాలను కప్పిపుచ్చవలెను. నేను పాపరహితుడను, పావనుడను, ఇతరులలో లోపాలు గలవు అనే ఆలోచన ఎవరి మదిలో కూడ కల్గరాదు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క దయాళుతత్వమే మన పాపములను కప్పిపుచ్చు చున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. ఈ విషయమును మనము సదా గుర్తుంచుకోవలెను. వారిట్లు తెల్పిరి: " వాస్తవానికి మానవుని తప్పిదాలను అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. ఎందుకనగా అతడు దయాళుడు. దేవుని ఈ దయాళు తత్వమే అనేకులను పుణ్యాత్ములుగా తీర్చిదిద్దినది. అలా కాకుండా ఒకవేళ దేవుడు తన దయాళు తత్వంను ప్రదర్శించనిచో మానవునిలో ఎన్నెన్ని లోపాలు, బలహీనతలు గలవో అందరికి తెలిసేవి"

మనము సదా గుర్తుంచుకోవలసిన విషయం ఇది. ఈ విషయమును జ్ఞప్తి యందుంచుకొని మానవుడు సదా ఇస్తిగ్ఫార్ చేయూచు, దేవుని నుండి క్షమాపణలు కోరుచు అతని కరుణను పొందుటకు ప్రయత్నించవలెను. అతని నుండి క్షమాపణలు కోరుచున్న సమయంలో తమ లోపాలను పరిశీలించు కొనుచూ, ఇతరుల లోపాలను ప్రచారం చేయకుండా ఉండవలెను. నేను ఎలా ఉన్నాను అనే విషయమునకే అధిక ప్రాధాన్యతను ఇవ్వుము. అంతేగాకా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా నా పాపములను కప్పిపుచ్చున్నాడో అదే విధముగా నేను కూడ ఇతరుల లోపాలను కప్పి పుచ్చవలెనని సదా ఆలోచించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా గుణాలను అలవర్చుకొనుటయే మానవుని గొప్పతనము. అనగా అల్లాహ్ తఆలా గొప్ప గుణములను, లక్షణములను సాధ్యమైనంత వరకు అలవర్చుకోవలెను. తనను తాను అల్లాహ్ తఆలా ప్రకారము మార్చుకోవలెను. ఉదాహరణకు అల్లాహ్ తఆలా క్షమించును. కనుక మానవుడు కూడ క్షమించవలెను." ఇతరులను క్షమించే గుణమును అలవర్చుకోవలెను. అదే విధముగా కరుణ, దయా, సానుభూతి మొ॥నవి గలవు. కావున మానవుడు కూడా ఇతరులపై కరుణను, దయాను, సానుభూతిని చూపాలి. అదే విధముగా అల్లాహ్ తఆలా దయాళు తత్వం గలవాడు. కనుక మానవుడు కూడ ఆ లక్షణమును అలవర్చుకోవలెను. ఆ విధముగా తన సోదరుల తప్పులను, పొరపాట్లను కప్పిపుచ్చాలి. కొందరికి ఇతరుల లోపాలను చూసినప్పుడు వాటిని పూర్తిగా ఇతరులకు తెలుపనంత

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

వరకు వారికి ఏమి తోచని స్థితి కల్గుతుంది. కాని హదీసులో మాత్రం తన సోదరుని లోపాలను కప్పిపుచ్చువారి లోపాలను కూడ అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. మానవుడు గొప్పలకు పోకూడదు, కుటిల తత్వంను ప్రదర్శించ కూడదు, ప్రజలతో దురుసుగా ప్రవర్తించకూడదు, కేవలం వారి పట్ల ప్రేమాభిమానాలను మాత్రమే ప్రదర్శించాలి. ”

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 339-340, ప్రచురణ 1985)

ఒకమారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భేటిలో ఒకరి బలహీనతల గూర్చి చర్చించబడెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నీవు ఎంతో ఆనందముతో అతని లోపాలను గూర్చి చర్చించసాగితివి, కాని అతనిలో గల మంచి అలవాట్లను గూర్చి చర్చించినచో ఎంత బాగుండును? అని అతనిని ఉద్ధేశించి సంభోదించిరి.

(సేకరణ: జికరే హబీబ్ పుట 57)

చివరికి అతనిలో ఏన్నో కొన్ని మంచి లక్షణాలు ఉండే ఉంటాయి కదా!, వాటిని తెలిపినచో ఎంత బాగుండేది. కావున సమాజంలోని చెడును నిర్మూలించుటకు, శాంతి, సామరస్యములను స్థాపించుటకు, ఇతరుల లోపాలను కప్పిపుచ్చి వారిలో గల మంచి లక్షణాలను ప్రచారం చేయడం తప్పనిసరి. మంచి లక్షణాలను ప్రచారం చేయడం వలన సత్కార్యములను ప్రోత్సహించిన వారగుదురు. ఒక సచ్ఛమైన ముస్లిం, సమాజంలో మంచిని మాత్రమే పోషించునట్లు తన నడవడికను కొనసాగించాలి. కేవలం నాలుక రుచి కొరకు, ఆనంద వాతావరణమును నెలకొల్పుటకు ఇతరుల తప్పిదములను చర్చించుట ఘోరమైన పాపము. అహ్మదీయులందరు ఇలాంటి దురలవాట్ల నుండి దూరముండవలెను. మనము ఏ విధముగా కూడ ఇతరులకు బాధను తలపెట్టమని, అది నాలుక ద్వారా గాని, చేతుల ద్వారా గాని, మరే విధముగానైన గాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో బైఅత్ ప్రతిజ్ఞ చేసినప్పడు దానిని పూర్తి చేయడం కూడ మన కర్తవ్యమే.

( సేకరణ: ఇజాలే అవ్హాం, రూహాని ఖజాయిాన్ సంపుటి 3, పుట 564)

నాలుక ద్వారా ఏర్పడిన గాయం చాలా కాలం వరకు ఉంటుంది. ప్రజలను చులకనగా చూడడం, వారి లోపాలను ఎత్తి చూపడం వంటి వాటి ప్రభావం కూడ చాలా కాలం వరకు ఉండును. అందుకే మనము చాలా జాగ్రతను వహించాలి. మన సోదరుల కోసం మన హృదయంలో స్వచ్ఛమైన ప్రేమ, అభిమానం సానూభూతి ఉండాలి. మనము మన సోదరుల లోపాలను కప్పిపుచ్చినప్పడే మన హృదయంలో వారిపట్ల సానూభూతి కల్గుతుంది. వారి బలహీనతలను సరదాగా కాని, వాస్తవముగాని ఎత్తిచూపకూడదు. ఒకరి బలహీనతను చూచినచో అతని నుండి ఆయా పాపము లేదా బలహీనత దూరమగుటకు అతని సంస్కరణకు కృషి చేయుటయే నిజమైన సానుభూతి. ఒకవేళ వారి తప్పిదాల వలన సమాజానికి తలవంపులు వచ్చినచో, వాటిని దూరం చేయుటకు ప్రయత్నించాలి. అప్పడే అది సత్కార్యమగును, మరియు అల్లాహ్ తాలా ప్రీతి కూడ ఫలితముగా దక్కును.

ఈ విషయమును చర్చించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: “ఒకరిలో లోపము చూచినచో అతనికి రహస్యముగా ఉపదేశము చేయవలెను. (మౌనముగా అతన్ని ప్రక్కకు తీసుకెళ్లి ఉపదేశము చేయవలెను.) అంగీకరించనిచో అతని కొరకు దుఆ చేయవలెను. ఒకవేళ ఈ రెండు మార్గముల ద్వారా ప్రయోజనం చేకూరనిచో దానిని దైవేఛ్ఛగా భావించవలెను. అల్లాహ్ తాలా ఒకవేళ అతనిని స్వీకరించినచో అతని లోపాలను గూర్చి నీవు అత్యుత్సాహమును ప్రదర్శిస్తూ చర్చించకుము. అతడు మారుట కూడ సాధ్యమగును.” అతడు ఏదో ఒక రోజు తప్పక మార్పు పొందును. దీని ద్వారా తెలియున దేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ దృష్టిలో ఒకరు అహ్మదియ్యత్‌ను స్వీకరించినచో, వారి బైఅత్‌లో చేరినచో అల్లాహ్ తాలా అతనిని స్వీకరించినాడని అర్థం. ఒకరిని అల్లాహ్ తాలా స్వీకరించినప్పడు అతని లోపాలను గూర్చి చర్చించు హక్కు ఇతరులకు లేదు. ఒకరి లోపాలను అన్వేషించడం, వారిని వెంటాడడం, వారి తప్పలను లెక్కించు పనిలో ఉండడం, వారిని గూర్చి చేడుగా సంభాషించడం, అతని పట్ల ప్రజలకు విరక్తి కల్గునట్లు చేయడం భావ్యం కాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: అతనిలో మార్పు రావడం సహజం. వారు (అ) ఈ విషయమును చర్చిస్తూ మరొక చోట ఇట్లు తెల్పిరి: ఖుత్బ్ మరియు అబ్దాల్ ల నుండి కూడ కొన్ని సందర్భాలలో పొరపాట్లు సంభవించును. కొన్ని సార్లు ఖుత్బ్ వ్యభిచారమునకు కూడ లోనవును. ఎందరో వ్యభిచారులు, దొంగలు కూడ పరివర్తనం చెంది ఖుత్బ్‌లుగా పేరు గడించిరి. తొందర పాటుతో, ఆత్రుతతో ఇతరులను దూరం చేసుకోవడం మా అభిమతం కాదు. ఒకరి కుమారుడు చెడు మార్గమును అవలంభించినచో అతనిని సంస్కరించుటకు అతడు ఎంతగా ప్రయత్నించును?. అందుకే తన సోదరులను దూరం చేసుకోకూడదు. అతనిలో మార్పును సృష్టించుటకు పూర్తిగా ప్రయత్నించవలెను. ఒకరి లోపమును చూసి దానిని వ్యాపింపజేయుమని, వాటిని గూర్చి ఇతరులకు తెలుపమని పవిత్ర ఖుర్ఆన్ ఎక్కడ బోధించలేదు. పైగా **“వతవా సౌబిసబ్రి, వతవా సౌబిల్ మర్హమతి”** (బలద్ : 18) అని బోధించెను. వారు సహనంతో, ఓర్పుతో ఉపదేశించెదరు. **మరహామా** అనగా ఇతరుల లోపాలను చూసి వారికి ఉపదేశించడం. పైగా వారి కోసం

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### “అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

దుఆ చేయడం. దుఆలో ఎంతో శక్తి గలదు. ఒకరి తప్పను వంద సార్లు చెప్పి ఒక్క సారి కూడ దుఆ చేయని వ్యక్తి పట్ల విచారము. నలుబది రోజులు ఒకరి కొరకు అతి దుఃఖముతో దుఆ చేయనంత వరకు ఇతరులకు అతని లోపములను చెప్పకూడదు". మరల వారు ఇట్లు తెల్పిరి: "లోపమును బలపరచాలని మా ఉద్ధేశము కాదు. కేవలం దానిని ప్రచారము చేయకూడదు, నిందలు మోపకూడదు. ఎందుకనగా దేవుని గ్రంథములో చెడు ప్రచారం చేయడం, నిందలు మోపడం పాపముతో సమానమని తెలుపబడినది. " మరల వారిట్లు తెల్పిరి: " షేక్ సాఅది గారికి ఇద్దరు శిష్యులుండేవారు. వారిలో ఒకరు సత్యాన్ని, వివేకాన్ని వ్యాపింప జేసేవారు. రెండవ వాడు అసూయ, ఈర్ష్య పడేవాడు. చివరికి ఒకరోజు మొదటి శిష్యుడు గురువుతో నేను ఏదైనా తెల్పినచో ఈ రెండవ వాడు అసూయ పడుచున్నాడని తెలుపెను. అందుకు షేక్ సాఅది గారు ఇట్లు సమాధానం ఇచ్చిరి: ఒకరు అసూయ పడుచూ నరకపు మార్గమును ఎంచుకొనెను, కాని నీవు అనుమానించుతూ పాపమును మూట కట్టుకున్నావు. " ఇందులో సత్కార్యము ఎక్కడ ఉన్నది. నీవు నాకు తెల్పచున్నావు. అనూమానించుతూ నీవు కూడ నరకపు మార్గమునే అవలంభించుతున్నావు. ఈ విధముగా ఇరువురు పాపాత్ములైనారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "పరస్పరం కరుణ, దయ, క్షమాగుణము లేనంత వరకు ఈ సంస్థ అభివృద్ధి సాధ్యము కాదు. " ( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 78-79. ప్రచురణ 1985)


హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరి తమలో నూతన మార్పును కల్గజేసు కుంటామని ఒకవైపు మనము ప్రతీజ్ఞ చేస్తూ, మరోవైపు ప్రపంచానికి బానిసగా మారిన సమాజానికి మనము ప్రభావితులమై దేవుని సుగుణాలను, ఆదేశాలను తమలో అలవర్చుకొనుటకు ఏ మాత్రం ప్రయత్నించడం లేదు. ఈ విధముగా మనము బైఅత్ ప్రతీజ్ఞను పూర్తి చేయకుండా పాపాత్ములమ వుతున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను తీర్చిదిద్దాలని ఆశించినట్లుగా మనము తీర్చిదిద్దబడడం లేదు. వారు మనలను ఏవిధముగా చూడాలనుకున్నారు?. మనము పరస్పరం ఒకరు మరొకరిని క్షమించునట్లుగా వారు మనలను చూడదలచిరి. ఒకరి కోసం మరొకరు దుఆ చేయువారిగా చూడదలచిరి. ఒకరి లోపాలను మరోకరు కప్పిపుచ్చు వారిగా చూడదలచిరి.

మరొక సందర్భమున వారిట్లనిరి. ఒక సోదరుని లోపమును చూచి అతని కొరకు మన జమాఅత్ దుఆ చేయవలెను. దుఆ చేయకుండా ఆ లోపమును గూర్చి ప్రచారము చేసి, ఇతరులకు అందించినచో వారు పాపమునకు పాల్పడుచున్నారు. దూరము కాని లోపమేమున్నది. కనుక దుఆ ద్వారా ఇతర సోదరులకు సహాయము చేయవలెను. (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 77-78, ప్రచురణ 1985) ఒకరు మరొకరి లోపములను వెలికితీసే బదులు, ప్రచారం చేసే బదులు మనమిలా పరస్పరం సహకరించు కొన్నచో, ఒకరు మరొకరి కొరకు దుఆ చేసినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన విధముగా మనము నిజమైన జమాఅత్‌గా సిద్ధము కాగలము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముల మేరకు మన స్థితి ఇటులనే యుండవలెను. ఈ స్థితియే మన క్షమాపణ, అనుగ్రహ, దాచిపెట్టుటకు కారణమగును. అల్లాహ్ తఆలా క్షమాపణలో వచ్చుటకు, అతని శుభములను పొందుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకొక దుఆ నేర్పించారు. దానిని మనము పదే పదే ఆర్జించవలెను. ఆ దుఆ ఇట్లు గలదు. ఓ అల్లాహ్! ఇహ పరలోకములో నేను నీ క్షమాపణను యాచించుచున్నాను. ఓ సంరక్షకుడా! ధర్మము, ప్రపంచము, ధనము, కుటుంబము, గృహములో నేను నీ రక్షణను కోరుకుంటున్నాను. ఓ అల్లాహ్! నా లోపములను కప్పిపుచ్చుము. నాకు నా భయముల నుండి శాంతిని ప్రసాదించుము. ఓ అల్లాహ్! ముందు, వెనుక, కుడి, ఎడమ నీవు సర్వముగా రక్షించుము. క్రింది నుండి వచ్చే బాధ నుండి రక్షణ పొందుటకు నేను నీ వైభవ శరణమును కోరుచున్నాను."

(సునన్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ మా యకూలూ ఇజస్సుబహ్, హదీస్ 5074)

మనము ఈ దుఆ మన కొరకు చేసినప్పుడు ఇతరుల కొరకు కూడ మనము ఇలాంటి భావమునే కలిగి యుండవలెను. ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా మన దుఆలను కూడ ఆమోదించును. అల్లాహ్ తఆలా ప్రీతిని మనము పొందు వారమగుదుము గాక!

నమాజ్ తరువాత పాకిస్తాన్‌లోని జమాఅత్ నన్కానా సదర్ జమాఅత్ అయిన గౌ॥ మలిక్ సలీమ్ లతీఫ్ అడ్వొకేట్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. వీరు మలిక్ ముహ్మద్ షఫీ గారి కుమారులు. 70 సం॥లు వారి వయస్సులో, 30 మార్చి 2017వ తేదీన ఉదయం సుమారు 9 గం॥లకు తమ కుమారునితో కలిసి న్యాయస్థానమునకు వెళ్లుచుండగా మార్గమధ్యలో అహ్మదియ్య శత్రువు అయిన ఒకరు కాల్చి షహీద్ చేసెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఈ అమరుని కుటుంబములో అహ్మదియ్య జమాఅత్ వారి తండ్రి గారైనా గౌ॥ ముహమ్మద్ షఫీ గారి ఇద్దరు మామలు అనగా హజ్రత్ హాఫిజ్ నబీ భక్ష్ మరియు హజ్రత్ జమాలొద్దిన్ గార్లైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల ద్వారా వ్యాపించినది. వారి స్వస్థలం ఖాదియాన్‌కు సమీపంలో గల చక్ సాదుల్లాహ్ నజద్. ఈ అమరుని తండ్రి గారు జన్మ:తా అహ్మదీయులు. దేశ విభజనకు పూర్వమే వీరు నన్కానా ప్రాంతమునకు వచ్చి నివాసం ఉండసాగిరి. అమరులు ప్రారంభపు విద్యాభ్యాసం నన్కానా ప్రాంతములోనే కొనసాగించిరి. ఆ తరువాత లాహోరులో ఎల్.ఎల్.బి పూర్తి చేసి 1967లో వకీలుగా ప్రాక్టీస్ ప్రారంభించిరి. దుర్ఘటణ సమయంలో ఈ అమరుడు తన కుమారుడు ముహమ్మద్ పర్హాన్ అడ్వొకేట్‌తో పాటు న్యాయస్థానమునకు ఉదయం 9 గంటల ప్రాంతమున మోటర్ సైకిల్ పై బయలుదేరిరి. వారి కుమారుడు మోటర్ సైకిల్ నడుపుచుండెను. అక్కడ దగ్గరిలో బాజార్ బేరి అనే నాలుగు దారుల వద్దకు చేరుకోగానే ఒక వ్యక్తి వారిని ఆగమని సైగ చేసెను. మూల మలపు వలన మోటర్ సైకిల్ నెమ్మదిగానే వస్తున్నది. ఆ సమయంలో ఆ వ్యక్తి తన తుపాకి తీసి వారిపై కాల్పులు జరుపగా, ముందు గల ప్రక్కటెముకలలో బులెట్లు




EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ਖ਼ਾਦਿਯਾਨ੍
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 04 MAY 2017 Issue No. 18

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

దూసుకెళ్ళాయి, ఆ తరువాత మళ్ళి బుల్లెట్స్ నింపి మరల కాల్పులు జరుపగా వారి వెనుక భాగంలోకి చొరబడినవి. ఫలితముగా ఈ అమరుడు అక్కడిక్కడే కుప్పకూలాడు. అంతలోనే దుండగులు వారి కుమారునిపై కూడ కాల్పులు ప్రారంభించిరి. కాని అదృష్టం కొలది వారికి బుల్లెట్స్ తగలేదు. ఆ తరువాత కూడ పదే పదే కాల్పులు జరుపుటకు ప్రయత్నించినా ఫలితం లేకపోయినది. వారి కుమారుడు ఎంతో గట్టిగా కలిమాను పఠించడం ప్రారంభించినా కూడ చుట్టు ప్రక్కల ఉన్నవారెవరు కూడా వారిని కాపాడుటకు ముందుకు రాలేదు. తమాషా గా చూడసాగిరి. మూడవ సారి తుపాకి లోడు చేయుటకు ప్రయత్నించగా లోడు కాలేదు. అందుకే దుండగులు అక్కడి నుండి పారిపోయిరి. ఆ సమయంలోనే గాయాలతో ఉన్న మలిక్ సలీం లతీఫ్ గారు ప్రాణాలు విడిచి అమరులైనారు. ఈ అమరుని తండ్రి గారు దేశ విభజనకు పూర్వమే మండల అధికారికి సహాయకునిగా పని చేసేవారు. అందుకే వారు ఎందరో అహ్మదీయులను నన్కానా ప్రాంతములో నివాసం ఏర్పరుచు కోనుటలో సహాయపడిరి. నన్కానా పట్టణంలో ఒక ప్రాంత మంతయు అహ్మదీయులతో నిండి పోయినది. ఆ ప్రాంతమునకు అహ్మదీయ్యా వీధి అని నామకరణం కూడ చేయడమైనది. కాని 1974వ సంవత్సరములో జమాఅత్‌కు వ్యతిరేకముగా పాకిస్తాన్‌లో ఒక చట్టాన్ని రూపొందించినప్పడు వ్యతిరేకుల ఒత్తిడి వలన అహ్మదియ్యా వీధి పేరును మారుస్తూ ఖిజఫి స్ట్రీట్ అని నామకరణం చేయడమైనది. ఈ అమరులు మధ్యలో మూడు సంవత్సరాలు మినహా యించగా 1977 నుండి అమరత్వం పొందువరకు నన్కానా జమాఅత్‌కు సదర్‌గానే బాధ్యతలు చేపట్టసాగిరి. అమరునిలో ఎన్నో ఉత్తమ లక్షణాలు గలవు. అందరితో కలసి మెలసి ఉండేవారు, ఆతిథ్యం ప్రత్యేకించి కేంద్రము నుండి వచ్చిన అతిథులకు అతిథి మర్యాధులు చేసేవారు. పేదవారికి సహాయం అందించేవారు. ఇతరులకు కూడ వారి అవసరాలకు అనుగుణముగా సహాయ సహకారములు అందించేవారు. క్రమం తప్పకుండా నమాజ్ సల్పేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం ఉండేది. నిర్భయుడు, ధైర్యవంతుడు. జమాఅత్ ఇతర సభ్యులతో పాటు వీరు కూడ అధికముగానే వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. 1989వ సంవత్సరములో అనేకుల గృహాలను వ్యతిరేకులు అగ్నికి ఆహూతి చేసి, వారి సామాగ్రి నంతయు దోచుకొనిరి. ఆ సమయంలో వీరి గృహము కూడ అగ్నికి ఆహూతి అయినది. అంతగా వ్యతిరేకత ఎదురైనను వారు పటిష్ట విశ్వాసమును ప్రదర్శించిరి. 2010లో స్థానికముగా నిర్మించిన మస్జిద్‌కు అధికముగా సేవ చేయు భాగ్యము కూడ వీరికే దక్కినది. ఈ అమరుని శ్రీమతికి కూడ చాలా కాలం వరకు సదర్ లజ్నా ఇమా అల్లాహ్ గా సేవ చేయు భాగ్యము లభించినది. కొన్ని సంవత్సరాల క్రితమే వీరి శ్రీమతి పరమపదించినది. ఈ అమరుని మామా గారు గౌ॥ మలిక్ ముహమ్మద్ గారు. వీరు సేవాల్ ప్రాంతపు వాజ్యమును కొనసాగించుటకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి. ధార్మిక ఖైదిగా బంధించబడినప్పడు వారు కారాగారములోని పరమపదించిరి. ఈ అమరుని కుటుంబములో ఇద్దరు కుమారులు, ఒకరు మలిక్ ముహమ్మద్ ఓవైస్ గారు లాహెూర్‌లో సివిల్ న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తుండగా, మరో కుమారుడు ముహమ్మద్ పర్‌హాన్ అడ్వొకేట్‌గా వృత్తిని కొనసాగిస్తున్నారు. అంతేగాకా వీరు ప్రస్థుతం ఖుద్దాముల్ అహ్మదియ్యా ఖాయిద్‌గా కూడ నియమితులైనారు. ఒక కూతురు డా॥ సమ్రా వఖార్ గారు లాహెూర్‌లో ఉన్నారు. అమరునికి ముగ్గురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు గలరు. వారి సోదరులలో ఒకరు మలిక్ ముహమ్మద్ నసీం గారు లండన్‌లోనే ఉన్నారు. అమరుని తండ్రి మరియు డా॥ అబ్దుస్సలాం గారి తల్లి గారికి దగ్గరి బందుత్వం గలదు. అమరుని కుటుంబ సభ్యుల కోరిక మేరకు అమరున్ని నన్కానా జమాఅత్‌లోనే సమాధి చేసిరి.

అల్లాహ్ తఆలా అమరుని స్థాయిని పెంచుగాక! వారి సంతానము కూడ వారి అడుగుజాడలలో నడుచుగాక! సత్కార్యములలో ముందడుగు వేయుదురుగాక! అహ్మదియ్యత్ వ్యతిరేకులు, శత్రువులను అల్లాహ్ తఆలా త్వరగా శిక్షించుగాక! (ఆమీన్)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలు అర్పించగల ఇట్టి యెాగ్యులు ఎలాచేజిక్కగలరు,ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆ హజ్రత్ (స.అ.వ) గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించినట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆవిధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిద సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింపజేయగలము, కాని ఎప్పటివరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆ హజ్రత్ (స.అ.వ) గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గలవారనగా కొన్ని సంధర్బాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృష్కథంతో ఒకవేళ ఇట్టి ప్రావిణ్యం మరియు అర్హతలుగల వ్యక్తులు ముందుకు సాగినట్లయితే వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియజేసిన కూడ చాలా లాబము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241.242)

## ప్రత్యేక ప్రార్ధనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

**“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం”**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz